పాలేరులో చిరుత

మహానంది, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం ఎంసీ ఫారం- మహానంది రహదారిలోని పాలేరు వాగులో శనివారం రాత్రి చిరుతపులి కనిపించింది. దైవదర్శనం కోసం మహానందికి వాహనంలో వస్తున్న భక్త బృందం నల్లమల నుండి పాలేరు వాగులోంచి అవతల ఉన్న పంట పొలాల్లోకి చిరుత వెళ్తుండటం గుర్తించారు. వాహనాన్ని నిలిపి చిరుతను చిత్రీకరించారు.

భ్రమరాంబికాదేవికి లక్ష కుంకుమార్చన



లక్షకుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల మహాక్షేత్రంలో శనివారం పౌర్ణమిని ఘడియలను పురస్కరించుకుని సాయంత్రం భ్రమరాంబికాదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శని, ఆదివారాలు సెలవు రోజులు కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. స్వామి, అమ్మవార్లకు శ్రీశైలంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీలో ఊరేగింపుగా గిరిప్రదక్షణ చేపట్టారు. ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపము, అంకాళమ్మ ఆలయం, నందిమండపము, మల్లికార్జున సదనం, బయలు వీరభద్రస్వామి ఆలయం, అక్కడి నుంచి వలయదారి మీదుగా గణేష సదనం, గోశాల, విభూతిమఠాల మీదుగా రుద్రవనం చేరుకొని తిరిగి నందిమండపానికి చేరుకుంది. అనంతరం ఉత్సవమూర్తులకు ఊయలసేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా నిత్యకళారాధనలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన సాయినటరాజ అకాడమీ బృందం నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. శైవ గీతాలకు శ్రీహిత, వైష్ణవి, సహస్ర తదితరులు నృత్యప్రదర్శనతో అలరించారు.శ్రీశైలం మహాక్షేత్రానికి వారాంతర సెలవు రోజులను పురస్కరించుకుని క్షేత్రానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.



క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు



గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఏకగ్రీవం..!



నెహ్రూనగర్‌లో చేతులు పైకి ఎత్తి చైర్మన్ ను ఎన్నుకుంటున్న టీసీ మెంబర్లు.

- సాగునీటి సంఘాలన్నీ కూటమికే
- జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

నంద్యాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి)

అనుకున్నట్లుగానే అయింది. జిల్లాలో సాగునీటి సంఘాలను ఈ ఎన్నికల్లో కూటమి సొంతం చేసుకుంది. ఎక్కడా పోటీ లేకుండా అన్ని స్థానాలను కూటమి మద్దతుదారులు గెలుచుకున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్క నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గమంటూ తమ మద్దతుదారుల గెలుపునకు కృషి చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకపోవటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

గత ప్రభుత్వం మాదిరి కాకుండా..

జిల్లా వ్యాప్తంగా సాగునీటి సంఘాలు 261 ఉన్నాయి. వీటికి సంబంధించి దాదాపు 9 ఏళ్ల తర్వాత ఎన్నికలు జరిగాయి. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలు లేకుండా ఆయా సాగునీటి సంఘాలకు తమ వారికి కట్టబెట్టింది. ఆయా సంఘాల చైర్మన్లు వైసీపీ మద్దతుదారులు అవటంతో ఆయా సంఘాల పరిధిలో ఉన్న కాలువలకు, చెరువులకు ఏం చేస్తే బాగుంటుందన్న ఆలోచన చేయలేదు. పైగా అప్పట్లో వైసీపీకి ఎదురు చెప్పే పరిస్థితి లేకపోవటంతో ఆయా సాగునీటి సంఘాల పరిధిలో ఆయకట్టు రైతులు ఏమీ అడగలేని పరిస్థితి. దీంతో గత ఐదేళ్ల కాలంలో పంట కాలువలు, చెరువులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలాచోట్ల చివరి ఆయకట్టు రైతుకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి సంఘాల చైర్మన్లను తమకు అనుకూలంగా ఎన్నికలు జరిపి, అక్కడి రైతుల ద్వారా ఎన్నికునే విధానం చేపట్టడం వల్ల జవాబుదారీతనం ఉంటుందని భావించి, ఎన్నికలను నిర్వహిణ చేపట్టింది. ఇందుకు సంబంధించి అక్టోబరు 21న నోటిఫికేషన్ జారీ చేసినా తర్వాత రెండుసార్లు వాయిదా పడినా, చివరకు శుక్రవారం సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. తర్వాత డీసీ ఎన్నికలు ఈ నెల 17న జరగనున్నాయి.

అంతా ఏకపక్షం..

జిల్లా వ్యాప్తంగా 261 నీటి సంఘాలు ఉండగా, 2487 టీసీ (ప్రాదేశిక నియోజకవర్గం)లు ఉన్నాయి. వీటి పరిధిలో 4,98,190 ఎకరాల ఆయకట్టు ఉండగా, 3.09 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మొదట ఓటర్లు టీసీ మెంబర్లను ఎనుకున్నారు. వీరంతా ఆయా సంఘాలకు సంబంధించిన సభ్యులు మధ్యాహ్నం నుంచి చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. సాగునీటి సంఘాలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలు అయితే నిర్వహించింది కానీ అన్నిచోట్ల ఏకగ్రీవమయ్యాయి. వైసీపీ నుంచి ఎక్కడా కూడా పోటీ ఎదురు కాలేదు. దీంతో అంతా అన్ని చోట్ల కూటమి మద్దతుదారులే నీటి సంఘాలను కైవసం చేసుకున్నారు. ఈ నెల 17న డీసీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ఏకగ్రీవాలను పరిశీలిస్తే డీసీలు కూడా పూర్తిగా కూటమి కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఆయా సంఘాలకు ఎన్నికైన వారే డీసీ చైర్మన్లను ఎన్నుకుంటారు కాబట్టి, శుక్రవారం ఫలితాలే మళ్లీ పునరావృతమవుతాయన్నది స్పష్టమవుతోంది.



ఉడుములపాడు గ్రామంలో ఎన్నికైన మాదాసు స్వర్ణలతకు డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న ఎన్నికల అధికారి నాగమణి

ఎమ్మెల్యే, ఎంపీ వర్గమంటూ..

జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి ప్రజాప్రతినిధులే ఉన్నారు. దీంతో ఎక్కడా కూడా పోటీ అనేది లేకుండా పోయింది. కానీ నందికొట్కూరు నియోజకవర్గంలో మాత్రం కూటమి ప్రజాప్రతినిధులకే చెందిన వారి మధ్యే పోటీ ఎదురైంది. పగిడ్యాల మండలం మూరవకొండ, ముచ్చుమర్రి, సంబంధించిన సాగునీటి సంఘాలకు స్థానిక ఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి వర్గానికి చెందిన వారు పోటీపడ్డారు. ఇందులో మూరవకొండ ఎమ్మెల్యే వర్గానికి, ముచ్చుమర్రి ఎంపీ వర్గానికి చెందిన మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. ఇక ఇదే నియోజకవర్గంలోని మిడ్తూరు మండలం తలముడిపి ఎన్నిక విషయంలోనూ ఎంపీ, ఎమ్మెల్యే వర్గం మధ్య పీటముడి పడింది. తలముడిపి చెరువులో నీళ్లే లేవు కాబట్టి ఎన్నికలు ఎందుకని ఎమ్మెల్యే వర్గం, ఎన్నికలు జరిగితే నీళ్ల కోసం పోరాడవచ్చని ఎంపీ వర్గం పట్టుబట్టింది. చివరకు ఇక్కడ ఎన్నికలు జరగలేదు. ఇక జలకనూరులో మద్దిగుండం చెరువుకు సంబంధించిన ఎన్నికలు కూడా జరగలేదు. ఈ చెరువు నీటిని సుంకేసుల, జలకనూరు గ్రామాలు పంచుకుంటాయి. ఈ చెరువుకు తూము ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో జలకనూరు గ్రామ రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను తీర్చేంతవరకు ఎన్నికలు జరగనివ్వబోమని జలకనూరు రైతులు పట్టుబట్టడంతో ఇక్కడ కూడా ఎన్నికలు జరగలేదు. అలాగే ఇదే నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం కొత్తపల్లి, గువ్వలకుంట్ల నీటి సంఘానికి ఫోరం లేకపోవటంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆత్మకూరు మండలం పేరూరు, గోసాయికట్ట చెరువు, హయత్‌ఖాన్ చెరువు, జూపాడుబంగ్లా మండలం మాచినేనిపల్లె పెద్ద చెరువులకు సంబంధించిన సంఘాల ఎన్నికలు వాయిదాపడ్డట్లు అధికారులు తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 261 సాగునీటి సంఘాలకు గాను 253 చెరువులకు ఎన్నికలు ముగిశాయి.



జలకనూరు గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికలను బహిష్కరించిన గ్రామ రైతులు

జిలాలో కేసీ కాలువ, ఎస్సార్బీసీ, తెలుగుగంగ, శివభాష్యం, మైనర్ ఇరిగేషన్, మైలవరం ప్రాజెక్టు కింద 261 సాగునీటి సంఘాలు (డబ్ల్యూయూఏ) ఉన్నాయి. వీటికి సంబంధించిన ఏకగ్రీవమైనవి, పెండింగ్ ఎన్ని ఉన్నాయనే వివరాలు కింద తెలిపిన విధంగా ఉన్నాయి.

నంద్యాల జిల్లా సాగునీటి సంఘాల ఎన్నికల వివరాలు

ప్రాజెక్టు	డబ్ల్యూయూఏ	ఏకగ్రీవం	పెండింగ్
కేసీ కెనాల్	52	52	00
ఎస్సార్బీసీ	50	50	00
తెలుగుగంగ	47	46	01
శివభాష్యం	7	5	01
మైనర్ ఇరిగేషన్	104	98	06
మైలవరం	1	1	00
మొత్తం	**261**	**253**	**08**

మీరూ అంతేనా..?



టిడ్కో ఇళ్ల సముదాయంలో మొలిచిన ముళ్ళకంప్ప చెట్లు

- టిడ్కో ఇళ్ల కోసం ఎదురు చూపులు....!
- కూటమి ప్రభుత్వం వచ్చాక సొంత ఇండ్లలోకి వెళ్లవచ్చనుకున్న లబ్ధిదారులు
- కనీస వసతులు కల్పించని కూటమి ప్రభుత్వం
- నత్తనడకగా సాగుతున్న పనులు
- రూ.30 కోట్లకుపైగా ప్రతిపాదనలు

ఆదోని, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో టిడ్కో ఇళ్లపై గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు కక్షపూరితంగా వ్యవహరించింది. సొంతింటి కల సాకారమైందని గంపెడాశతో టిడ్కో గృహాల్లో చేరిన లబ్ధిదారులను సమస్యలు చుట్టుముట్టాయి. కొంతమంది లబ్ధిదారులకు అధికారులు ఇళ్ల తాళాలు ఇచ్చారేగాని వసతులు కల్పించలేదు. మొక్కుబడిగా ప్రారంభోత్సవాలు చేయించి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమస్యలను పరిష్కరిస్తుందని లబ్ధిదారులు అనుకున్నారు. ఆరునెలలు గడచిపోయాయి. 90 శాతం పూర్తయిన ఇండ్లలో మిగతా పనులు పూర్తి చేయించడానికి, వసతులు కల్పించడానికి ఆరునెలల టైం సరిపోయేదే. కానీ ప్రభుత్వానికి ఆ ఊసే లేదని ఆచరణలో కనిపిస్తోందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో టిడ్కో ఇండ్ల విషయంలో చేసిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. మీరు కూడా వైసీపీ ప్రభుత్వంలాగేనా? అని సందేహిస్తున్నారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లపనులు 90శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఆ 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. ఎన్నికలకు ఏడాది ముందు వాటిని తూతూమంత్రంగా పూర్తి చేసి మమ అనిపించింది. ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ఏడాది కింద టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించారు. అయితే హడావుడిగా కొంతమందికి లబ్ధిదారులకు తాళాలు ఇచ్చారు. ఆ ఇండ్లలో ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు.

మౌలిక సదుపాయాలు ఎక్కడ?

టిడ్కో గృహ సముదాయాల నిర్వహణను అధికారులు పూర్తిగా గాలికొదిలేశారు. ఏడాది దాటినా కనీస వసతులపై దృష్టి పెట్ట లేదు. ఆదోని సిరుగుప్ప రోడ్డులో నిర్మించిన 4,720 ఇండ్లు పూర్తి చేస్తే 1,512 మందికి తాళాలు ఇచ్చారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 4272 ఇళ్లు పూర్తికాగా అందులో 2వేలు మందికి తాళాలు ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా టిడ్కో సముదాయంలో కనీస వసతులు లేకపోవడంతో నివాసముండేందుకు లబ్ధిదారులు వెనకడుగు వేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది.



టిడ్కో ఇళ్లకు వెళ్లే దారి

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా

టిడ్కో ఇళ్లు నిర్మించిన చంద్రబాబు ఐదేళ్ల తరువాత మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఆరు నెలలైనా ఇంతవరకు టిడ్కో ఇండ్లను పూర్తి చేయడంలో, సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మాత్రం లబ్ధిదారులు అక్కడ నివాసం ఉండాలని చెప్పినా వసతులు లేకపోవడంతో లబిదారులు సాహసించడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ముళ్ళ కంపలు మొలచాయి. నివాసముండే ఇండ్లకు కనీస సౌకర్యాలైన తాగు నీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు లేవు.



టిడ్కో ఇళ్లు

మిగతా 6లో

మహానంది ఆలయ దర్శనం వేళల్లో మార్పు

మధ్యాహ్నం 12.30 నుండి 2 గంటల వరకు విరామం

మహానంది, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మహానంది ఆలయ దర్శనం వేళల్లో ఈ నెల 20 నుండి స్వల్పమార్పులు చేసినట్లు ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. మహానివేదన అనంతరం స్వల్ప విరామం అవసరమని వైదిక కమిటీ తీర్మానం మేరకు 20 నుండి మధ్యాహ్నం 12.30 గంటల నుండి 2 గంటల వరకు దర్శనంలో విరామం ఉంటుందని, ఆ తర్వాత తలుపులు తెరచి రాత్రి 9.30 గంటల వరకు దర్శనం ఉంటుదని ఈవో పేర్కొన్నారు.



మహానంది ఆలయం ముఖద్వారం

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

ప్రధాన న్యాయాధికారి జి. కబర్ది



ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది

కర్నూలు లీగల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ది అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా స్థానిక లోక్ అదాలత్ భవనంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కక్షిదారులు వ్యయప్రయాసలకు లోను కాకుండా లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలని, సివిల్ క్రిమినల్ కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న వివిధ కోర్టులలో న్యాయాధికారుల ఆధ్వర్యంలో కేసులను పరిష్కరించేందుకు 21 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బెంచ్‌లలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కర్నూలులో 6,211 కేసులు, ఆదోనిలో 1,306 కేసులు, ఆళ్లగడ్డలో 246 కేసులు, ఆలూరులో 248, ఆత్మకూరులో 126, బనగానపల్లెలో 329, డోన్‌లో 419, కోవెలకుంట్లలో 265, నందికొట్కూరులో 310, నంద్యాలలో 1,621 కేసులు, పత్తికొండలో 73 కేసులు, ఎమ్మిగనూరులో 1,594 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 268 ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కారమైనట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి తెలిపారు. పరిష్కారమైన కేసులలో రూ.10,01,33,939 విలువైన వివాదాలను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. వీటిలో అత్యధికంగా మోటారు వాహనాల ప్రమాదాల కేసులలో రూ.6,36,72,000ను పరిహారంగా బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కర్నూలు బెంచ్‌లో న్యాయాధికారులు పి. పాండురంగారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, పి. దివాకర్, ఎం. సరోజినమ్మ, జి. వందన, సీనియర్ న్యాయవాదులు వై. జయరాజు, పి. శివసుదర్శన్, బి. సుధారాణి, న్యాయవాదులు ఎన్. వెంకట్రావు, డి. మధుసూదన్‌రావ తదితరులు పాల్గొన్నారు.

18న కిసాన్ మేళా



సమావేశంలో ప్రసంగిస్తున్న ఏడీఆర్ జాన్సన్

నంద్యాల రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి); నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈనెల 18న రైతు మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ వ్యవసాయ సహాయ సంచాలకుడు డాక్టర్ జాన్సన్ తెలిపారు. శనివారం స్థానిక పరిశోధన కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పరిశోధన కేంద్రంలో జరుగుతున్న పరిశోధనలు, ఆవిష్కరణల గురించి రైతులకు అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మేళా సందర్భంగా రైతులకు అభివృద్ధి పరిచిన నూతన వంగడాలతో పాటు ఇతర సాంకేతిక పద్ధతుల ప్రదర్శన క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిసాన్ మేళాలో మెట్ట ప్రాంతాలైన నాలుగు జిల్లాల నుంచి సుమారు 2000 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. కిసాన్ మేళాను విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ (సస్యరక్షణ) డాక్టర్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

నేడు టీజీవీ కళాక్షేత్రంలో నాటక ప్రదర్శనలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): నగరంలోని కళావాహిని సాంస్కృతిక, సాహితీ సంస్థ ఆధ్వర్యంలో, చింతామణి, సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. మనోహర్‌బాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఈ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం 4 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ తెలిపారు. కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామంలో, ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని నందవరం మండలం, కనకవీడు గ్రామంలో, ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో, పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని దేవనకొండ మండలం మాచాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని తెలిపారు.

రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు.

కళ

మళ్లీ మళ్లీ చూసేలా

ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్

సందేశమిచ్చే సూక్ష్మ చిత్రాలు

మల్లికార్జున ప్రతిభకు నిదర్శనాలు




చిత్రాన్ని చూపుతున్న మల్లికార్జున


చాక్ పీస్‌పై నమాజు చేస్తున్న ముస్లిం

ఆదోని, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): ఆయన కుంచెకు చూపుంటుంది. ఆలోచన ఉంటుంది. ఆయన చేతి వేళ్ల నుంచి అద్భుత సూక్ష్మ చిత్రాలు జాలువారుతాయి. ఆయనే ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మల్లమ్మ, గర్జన్న దంపతుల కుమారుడు మల్లికార్జున. ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలోని జడ్పీ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడం అలవాటు. ఆకులు, వక్కలు, చాక్ పీసులు, గంధపు చెక్కలు, గ్రానైట్ రాయిపై సూక్ష్మ చిత్రాలు గీస్తూ తన కళాత్మకతతో అందర్నీ ఆకట్టుకుంటున్నారు. పెన్సిల్, పెన్ను, పెయింటింగ్, డిజిటల్ పెయింటింగ్‌తో కళాకృతులు తయారు చేస్తున్నారు. దేశ నాయకులు, వినాయక చవితి, రంజాన్, క్రిస్మస్ తదితర పండుగల ప్రాధాన్యం తెలిపేలా చిత్రాలు గీయడం ఆయన ప్రత్యేకత. మాతృ దినోత్సవం సందర్భంగా గీచిన చిత్రాలు ఆకట్టుకుంటాయి. ఇటీవల కర్నూలు జిల్లాలో ఎస్పీగా పని చేసిన ఆకే రవికృష్ణ ఎదుట ఆయన చిత్రం గీచి ఆయనకు బహుమతిగా ఇచ్చి మన్ననలు పొందారు. ఏ బొమ్మ గీచినా దానికి ప్రాణం పోసే మల్లికార్జున పలువురి అభినందనలు అందుకున్నారు.


కంది బేడపై వినాయక ప్రతి రూపాలు






గ్రానైట్ బండపై దేశ నాయకుల ఫొటోలు

మీరూ అంతేనా?

(5వ పేజీ తరువాయి)

గత వైసీపీ ప్రభుత్వం, 4,720 గృహాలకు వైసీపీ రంగులు వేయడానికి రూ.50 కోట్లు ఖర్చు చేసింది. రంగులు వేయకుండా ప్రహరీ నిర్మాణం, విద్యుత్, తాగునీటి సౌకర్యానికి ఈ డబ్బు ఉపయోగించి ఉంటే టిడ్కో ఇళ్లల్లో లబ్ధిదారులు కాపురాలు ఉండేవారు. ప్రస్తుతం ఆ గృహ సముదాయాలలో విష పురుగులు స్థావరాలు ఏర్పరచుకున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇళ్ల చుట్టూ ప్రహరీ నిర్మించి కనీస అవసరాలు కల్పిస్తే ఆ ఇండ్లల్లోకి చేరేందుకు లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారు.


నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు పనులు నిలిపి వేసిన దృశ్యం


టిడ్కో ఇంటి సైడ్ ప్రొటెక్షన్ వాల్ పడిపోతుండగా అడ్డుగా ఉంచిన రాడ్

కనీస సౌకర్యాలు కల్పిస్తే చేరుతాం



రహదారులు, కనీస సౌకర్యాలు కల్పిస్తే ఇలలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నాం. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ సమస్య తీర్చకుండా ఎట్లా ఉండాలి? ఐదు ఏళ్ళుగా సొంత ఇంట్లో ఉండాలని అనుకుంటున్నాం. ప్రభుత్వాలు పట్టించుకోవాలి.

-పార్వతి, రాయనగర్, ఆదోని

సొంతింటి కల ఎప్పుడు నెరవేడుతుందో..



సొంతింటి కల ఎప్పుడు నెరవేరుతుందో తెలియడం లేదు. కొంతమందికి తాళాలు ఇచ్చారు. వారు కూడా ఇక్కడ నివాసం ఉండడానికి వెనకాడుతున్నారు. దీనంతటికీ కారణం ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించకపోవడమే.

-లలితమ్మ, శుక్రవారపేట, ఆదోని

అద్దె ఇంట్లో ఉంటున్నాం



నాలుగు వేలు ఇచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాం. సొంతిల్లు ఉందంటే ఈ మొత్తం మిగులుతుంది కదా.. కానీ అక్కడ సౌకర్యాలు ఏమీ లేవు. ఎట్లా నివసించాలి?

- పద్మావతి, రాంజల రోడ్డు, ఆదోని

సాహితీ పరిశోధక రత్నం 'సురవరం'

క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్


ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్‌తో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు14 (ఆంధ్ర జ్యోతి): తెలుగు సాహితీ జగతిలో పరిశోధక రత్నంగా ప్రసిద్ధ సాహితీవేత్త సురవరం ప్రతాప రెడ్డి నిలిచిపోతారని క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్ కొనియాడారు. శనివారం నగరంలోని మద్దూరునగర్‌లోగల పింగళి సూరన తెలుగుతోట సమావేశం హాలులో, సాహితీ సదస్సు - తెలుగు భాషా వికాస ఉద్యమం సంస్థల ఆధ్వర్యంలో, దివంగత పండుగ సుబ్బారెడ్డి స్మారకోపన్యాసం ఏర్పాటు చేశారు. 'సురవరం ప్రతాపరెడ్డి గారి సాహిత్య సేవ' అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్ మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి విలువలతో కూడిన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సురవరం జీవిత చరిత్రపై సాహితీవేత్త తొగట సురేశ్ బాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ, కన్వీనర్ డాక్టర్ దండె బోయిన పార్వతీదేవి, ఎం. లక్ష్మయ్య, మధురకవి ఎలమర్తి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

భాషా, సాహితీ రంగాల పురోభివృద్ధికి కృషి చేయాలి

టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య


పుస్తకాలు ఆవిష్కరిస్తున్న పత్తి ఓబులయ్య, సాహితీవేత్తలు

కర్నూలు కల్చరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): తెలుగు భాషా, సాహితీ రంగాల పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు, నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో, కర్నూలులోని భావనాప్రియ సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక పరిచయ సభలో ఆరు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్యంపై మమకారం, ఆదరణ తగ్గిపోతున్న తరుణంలో ఆరుగురు రచయితలు పుస్తకాలు ముద్రించి ఒకే వేదికపై ఆవిష్కరించడం సంతోషదగ్గ పరిణామమని చెప్పారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్‌పై హర్షం
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, గౌరు వెంకటరెడ్డి దంపతులు, నిరుద్యోగులు

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఎస్‌వీఆర్ కోచింగ్ సెంటరు ఆధ్వర్యంలో శనివారం స్థానిక గాంధీ నగర్‌లోని కోచింగ్ సెంటరులో సీఎం చంద్రబాబు చిత్ర పటానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డి దంపతులు, ఎస్‌వీఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, నిరుద్యోగులు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఒక ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు 16,347 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై తొలి సంతకం చేశారని తెలిపారు. ఈ ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న ప్రభుత్వాన్ని ఎన్డీయే ప్రభుత్వం ఆక్సిజన్ ఇచ్చి ఆర్థిక పురోగతి వైపు నడిపిస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు అహోరాత్రులు కృషి చేస్తున్నారనీ అన్నారు. అనంతరం శ్రీనివాసరెడ్డి, సురేష్, శ్రీనివాస్ ఫ్యాకల్టీ రచించిన గ్రూపు సంబంధించిన పుస్తకాలు గౌరు దంపతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, ఎస్‌వీఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, ఫ్యాకల్టీ నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూ వాలీబాల్ పురుషుల జట్టు ఎంపిక


ఆర్‌యు వాలీబాల్ జట్టుతో అతిథులు

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు ఈ నెల 18 నుంచి 22 వరకు యూనివర్సిటీ ఆఫ్ కేరళలో జరగనున్నాయి. ఈ పోటీలలో రాయలసీమ యూనివర్సిటీ జట్టు పాల్గొంది. శనివారం క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆర్‌యూ రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ పాల్గొని క్రీడాదుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. కేరళ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాయలసీమ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం జట్టు వివరాలు ప్రకటించారు.

- కే. అభినయ్, పవన్‌కుమార్ (ఎస్ఆర్‌కేడీసీ, నంద్యాల),
- వాసు నాయక్, లక్ష్మీనారాయణ, బాలాజీ నాయక్ (ఆర్‌యు కాలేజీ, కర్నూలు)
- భార్గవ్ (కేజీఆర్ డిగ్రీ కాలేజీ, బనగానపల్లె), సూర్యతేజ (శ్రీసాయి కృష్ణ డిగ్రీ కాలేజీ, కర్నూలు), ఇస్మాయిల్, (శ్రీలక్ష్మి బీపీడీ కాలేజీ, కర్నూలు), ఈశ్వర్ నాయక్ (సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీ, కర్నూలు), పి. రాజేష్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, శ్రీశైలం), పరశురాం (ఉస్మానియా డిగ్రీ కాలేజీ, కర్నూలు), రమేష్ నాయుడు (ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పత్తికొండ) ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌యూ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా. కేవీ శివకిషోర్, యూనివర్సిటీ బాలీబాల్ జట్టు మేనేజర్ ఇద్రుస్, కోచ్ రవి తదితరులు పాల్గొన్నారు.


స్వామియే శరణం అయ్యప్ప...


అలంకరణలో అయ్యప్పస్వామి విగ్రహం

భక్తిశ్రద్ధలతో విళక్కి పూజ

కర్నూలు కల్చరల్, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అయ్యప్ప స్వామి విళక్కి పూజ ఆదివారం కన్నుల పండువగా సాగింది. వందలాదిగా అయ్యప్ప భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. నగరంలోని అయ్యప్ప దీప మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలో కేరళలోని శబరిమలలో అయ్యప్ప స్వామికి నిర్వహించే పూజా కార్యక్రమాల లాగే ఈ వేడుకను నిర్వహించారు. నెహ్రూరోడ్డులోని పాత అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు భక్తులు ర్యాలీ నిర్వహించారు. వేడుకలో భాగంగా కేరళకు చెందిన భక్తులు చేసిన డోలు, ఖడ్గ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయ్యప్ప మాలధారలు మెట్ల పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు దీపోత్సవ కమిటీ సభ్యులు వసతి ఏర్పాట్లు చేశారు.


గ్రామోత్సవం


అయ్యప్పస్వామి పడిపూజ

రమణీయం రథోత్సవం



భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

ఆదోని రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం పాండవగల్లులో జరిగిన పాతూరు ఆంజనేయస్వామి రథోత్సవానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. శనివారం తెల్లవారుజాము నుంచి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల నుంచి తెచ్చిన పూలను అలంకరించి ఆభరణాలతో స్వామివారిని ముస్తాబు చేశారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు.

విద్యుత్‌ను ఆదా చేయండి

● ఎస్ఈ ఎం. ఉమాపతి



కరపత్రాలు విడుదల చేస్తున్న ఈఈ టి. శేషాద్రి

కల్లూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను ఆదా చేస్తే భావితరాలకు వెలుగు అవుతుందని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి శనివారం అన్నారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. అవగాహన లేమి ఏమరపాటు ఫలితంగా అధికమవుతున్న విద్యుత్ వాడకం తద్వారా కరెంటు బిల్లులపై ప్రభావం పడుతుందని సూచించారు. రోజురోజుకూ అధికమవుతున్న విద్యుత్ వాడకం సగటున రోజుకు కర్నూలు జిల్లాలో 11.59 మిలియన్ యూనిట్ల వాడకం ఉండగా గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే అది 3 మిలియన్ యూనిట్ల వాడకం అధికమన్నారు. అందులో 7 నుంచి 8 శాతం విద్యుత్ వివిధ కారణాలతో వృథా చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు ఇంధన పొదుపు వారోత్సవాల్లో పాల్గొని అవగాహన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కర్నూలు టౌన్ డివిజన్‌లో ఈఈ టి.శేషాద్రి ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కరపత్రాలను విడుదల చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నందికొట్కూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు పట్టణంలో గత వారం జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ రాఘవేంద్ర (24) శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 9వ తేదీన పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లోని ఓ ఇంట్లో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే లహరి అనే యువతి మంటల్లో కాలిపోగా, ఇదే ఘటనలో తీవ్ర గాయాలపాలైన రాఘవేంద్రను వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆరు రోజులుగా మృత్యువుతో పోరాడిన యువకుడు శనివారం మృతి చెందినట్లు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

నంద్యాల క్రైం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నంద్యాల రైల్వే స్టేషన్‌లోని 2వ ప్లాట్‌ఫామ్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోలీసులు శనివారం తెలిపారు. జీఆర్‌పీఎస్ ఎస్సై ఎస్. అబ్దుల్ జలీల్ వివరాల మేరకు సుమారు 60 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుడి మృతదేహం నంద్యాల రైల్వే స్టేషన్‌లోని 2వ ప్లాట్‌ఫామ్‌పై గుర్తించామని అన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. మృతుడు తెలుపు రంగుపై ఎరుపు, నీలం లైన్స్ గల నిండు చేతుల చొక్కా, గీతల లుంగీ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహం పక్కన లెదర్ చెప్పులు ఉన్నాయన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలు తెలిసినవారు నంద్యాల రైల్వే పోలీసులను సంప్రదించాలని, 9440627653, 9490081633 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

ఆటో బస్సు ఢీ.. ఇద్దరికి గాయాలు

కోడుమూరు రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోడుమూరు పట్టణంలో శనివారం ఉదయం ఆటో, బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. బుడగజంగాల కాలనీకి చెందిన వేదవతి, ఉపేంద్ర అనే తల్లీకుమారులు ఆటోలో వంట సామగ్రి తీసుకుని పల్లెల్లో విక్రయించడానికి బయలుదేరారు. అయితే స్థానిక అరుణోదయ బుక్ సెంటర్ వద్ద బస్సు, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తల్లికుమారులకు గాయాలు కావడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన వారిని లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.

కూలీ ఆత్మహత్య



మృతి చెందిన చాకలి రంగప్ప

కోసిగి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని డి. బెళగల్ గ్రామానికి చెందిన చాకలి రంగప్ప (45) దినసరి కూలీ మద్యంలోకి పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం జరిగింది. కొంత కాలంగా మద్యంకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోని రంగప్ప ఆర్థిక పరిస్థితి దిగజారిపోవడంతో జీవితంపై విరక్తి చెందాడు. పురుగు మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా.. కుటుంబ సభ్యులు గుర్తించి కోసిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య పద్మ, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రెండు బైకులు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

కోసిగి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోసిగి, హాల్వి రోడ్డులో రెండు బైకులు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో డీ బెళగల్ గ్రామానికి చెందిన కుమ్మరి బజారికి కుడి కాలు విరిగిపోయి తీవ్ర గాయాలపాయ్యాడు. ఈ సంఘటన శనివారం జరిగింది. డి. బెళగల్ గ్రామానికి చెందిన కుమ్మరి బజారి, నరసింహులు ఇద్దరు కలిసి హాల్వి నుంచి కోసిగికి బైక్‌పై వస్తుండగా కోసిగి నుంచి తిప్పలదొడ్డి గ్రామానికి చెందిన మరో వ్యక్తి సొంత గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా.. దుద్ది చెరువు సమీపంలో ఎదురెదురుగా వీరి బైకులు ఢీకొన్నాయి. బజారికి కాలు విరిగిపోయింది. వెంటనే 108 వాహనంలో కోసిగి ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం 108లో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పశుగ్రాసం దగ్ధం.. రూ.లక్ష నష్టం

ఓర్వకల్లు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నన్నూరు గ్రామానికి చెందిన రైతు లద్దగిరి రవి కల్లంలో ప్రమాదవశాత్తు శనివారం పశుగ్రాసం దగ్ధం కావడంతో రూ.లక్ష నష్టం వాటిల్లింది. మంటలను ఆర్పేందుకు ప్రజలు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పశుగ్రాసం అంతా కాలి బూడిదైంది. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



గత ప్రభుత్వంలో రైతులు దగా

రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి బీసీ

బనగానపల్లె, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్నదాతలను గత వైసీపీ ప్రభుత్వం దగా చేసి నట్టేట ముంచిందని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో బీసీ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం మొసలి కన్నీరు కారుస్తూ వైసీపీ నాయకులు నిరసనలు చేపట్టి రోడ్లెక్కడం దారుణమన్నారు. రైతుల తరపున వైసీపీ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. గత 5 ఏళ్లలో ప్రజాకంటకంగా వైసీపీ పాలన సాగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6 నెలలకే వైసీపీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ రోడ్డెక్కడం విడ్డూరమన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వైసీపీ పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు చెల్లించి రైతుల కళ్లలో ఆనందం నింపిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. వరదల్లో పంట నష్టం రూ.2వేల నుంచి రూ.10 వేలు పెంచి 4లక్షల మంది రైతులకు రూ.601 కోట్లు నష్టపరిహారం చెల్లించామన్నారు. .తుపాన్, భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన కోస్తా, రాయలసీమ రైతులను ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలో 85.46 మెట్రిక్ టన్నుల ధాన్యంఉత్పత్తి అవుతుంటే ఇప్పటికే 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2.03లక్షల రైతులనుంచి సేకరించి48 గంటల్లోనే నష్టపరిహారం అందించినఘనత తమ ప్రభుత్వానిదన్నారు. తమ ప్రభుత్వం పంట ఉత్పాదకత ఉత్పత్తిపై దృష్టిపెట్టడంతో 15శాతం వృద్ధి రేటును సాధించినట్లు తెలిపారు. రైతులకు కేంద్రప్రభుత్వం అందించే బీమాపై అవగాహన కల్పించి ఈ బడ్జెట్‌లో 1023 కోట్లు కేటాయించామన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన రూములను ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామ పంచాయితీ ఈవో సతీశ్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, ఈవోఆర్‌డీ సతీశ్‌రెడ్డి పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, గుల్లదుర్తి హరి, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడిని మీడియా ఎదుట హాజరు పరిచిన పోలీసులు

ఆత్మకూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని స్వరాజ్‌నగర్‌లో ఈ నెల 9న వెలుగు చూసిన చోరీ కేసుకు సంబంధించిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం అర్బన్ సీఐ రాము నిందితుడ్ని మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆదిలక్ష్మి స్వరాజ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈమె ఈ నెల 7న బెంగళూరుకు వెళ్లి 9వ తేదీన ఇంటికి తిరిగి వచ్చేలోగా ఇంటి తాళాలను పగలకొట్టి దొంగలు పడిన విషయాన్ని గుర్తించారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అక్కడ లభించిన సీసీ కెమెరా పుటేజీలతో విచారణ చేపట్టారు. ఆత్మకూరు పట్టణంలోని గరీబ్‌నగర్‌కు చెందిన షేక్ ఖాదర్ బాషాను నిందితుడిగా గుర్తించి అతడిని ఇంట్లోనే అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుంచి 3.75 తులాల బంగారు నగలు, 10తులాల వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.1.45 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడ్ని కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ కేసును ఛేదించిన ఆత్మకూరు అర్బన్ సీఐ రాము, ఎస్సైలు హుసేన్‌బాషా, వెంకటనారాయణ రెడ్డి తదితరులను ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి



మృతి చెందిన గిడ్డయ్య (ఫైల్)

ఆదోని రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బైక్‌పై నుంచి పడి సచివాలయ ఉద్యోగి గిడ్డయ్య(32) మృత్యువాత పడ్డాడు. పత్తికొండ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన జయరాముడు, హనుమంతమ్మల చిన్న కొడుకు గిడ్డయ్యకు 2019లో సచివాలయ ఉద్యోగం రావడంతో ఎమ్మిగనూరు మండలం గుడేకల్లు సచివాలయంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రెండేళ్ల క్రితం ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రాజేశ్వరిని గిడ్డయ్య వివాహం చేసుకున్నాడు. రాజేశ్వరి రెండు నెలల క్రితం నారాయణపురం లోని పుట్టింట్లో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శుక్రవారం విధులు ముగించు కొని ద్విచక్ర వాహనంపై భార్యా బిడ్డలను చూడడానికి బయల్దేరాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో నారాయణపురం క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో గిడ్డయ్య తీవ్రంగా గాయపడడంతో వాహనదారులు 108 వాహన సిబ్బంది సహాయంతో ఆదోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇస్వీ ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసు నమోదు

కోవెలకుంట్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి కారు నడుపుతున్న డ్రైవర్‌పై డ్రంకెన్‌డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. తమిళనాడు నుంచి కోవెలకుంట్ల మీదుగా బనగానపల్లె వెళ్తున్న కారును కోవెలకుంట్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తనిఖీ చేశారు. డ్రైవర్ మద్యం తాగి కారు నడుపుతున్నట్లు గుర్తించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొండపై నుంచి జారి పడి వ్యక్తి మృతి

ఆళ్లగడ్డ (శిరివెళ్ల), డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువ అహోబిలంలోని కొండపై నుంచి ఓ వ్యక్తి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే కర్నూలు జిల్లా కల్లూరు మండలం దూపాడు గ్రామానికి చెందిన నాగరాజు కొండపై నుంచి పడి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. నాగరాజు ప్రతి పౌర్ణమికి అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వెళ్తుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు.

కపటిలో కుటుంబంపై దాడి

- సొంతపార్టీ నాయకుడిపై రెచ్చిపోయిన బీజేపీ నాయకులు
- మారణాయుధాలతో దాడులు
- భర్త పరిస్థితి విషమం.. భార్యా బిడ్డలకు తీవ్ర గాయాలు



ఈరన్నకు చికిత్స చేస్తున్న వైద్యుడు



గాయాలపాలైన బీజేపీ నాయకుడు ఈరన్న



గాయపడిన ఈరన్న భార్యా బిడ్డలు

ఆదోని/ఆదోని రూరల్, డిసెంబరు 14 (ఆంధ్ర జ్యోతి): ఆదోని మండలం కపటి గ్రామంలో శనివారం బీజేపీ నాయకులు బీభత్సం సృష్టించారు. ఓ కుటుంబంపై దాడి చేసి రచ్చరచ్చ చేశారు. ఈ దాడిలో ఓ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండగా ఆయన భార్య, కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. వైసీపీలో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులు కొన్ని రోజుల క్రితం బీజేపీలో చేరారు. అప్పటి నుంచి వీరి మధ్య వైరం కొనసాగుతూనే ఉంది. ఒక్కసారిగా శనివారం రాత్రి ఓ వర్గం కుటుంబంపై మరో వర్గం బీజేపీ నాయకులు కారం చల్లి గొడ్డళ్లు, కత్తులతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఈరన్న, భార్య రాధమ్మ తెలిపిన వివరాల మేరకు రాత్రి 9గంటల సమయంలో గ్రామానికి చెందిన వెంకటేశులు, వెంకటస్వామి, రాజు, రవితోపాటు మరికొందరు ఇంటిపై దాడి చేసి కళ్లలో కారం చల్లి కత్తులు, కట్టెలతో దాడి చేశారన్నారు. చుట్టు పక్కల వారు గమనించి వారి దాడులను అడ్డుకోవడంతో తాము బతికి బయట పడ్డామన్నారు. ఇదిలా ఉండగా మరో వర్గానికి చెందిన వెంకటేష్ మాట్లాడుతూ... తాను బహిర్భూమికి వెళ్తుండగా ఈరన్న వెనుక నుంచి వచ్చి కట్టెలతో దాడి చేశాడని తెలిపాడు. దాడి ఘటన విషయం తెలుసుకున్న ఇస్వీ ఎస్ఐ సిబ్బందితో గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

- రెండు కార్లు ఢీ - నలుగురికి స్వల్ప గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

గోనెగండ్ల, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె క్రాస్‌రోడ్డు దగ్గర శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తు త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. ఆదోని నుంచి రాయచోటి సుబ్బయ్య తన కుటుంసభ్యులు నలుగురితో కలసి తన కారులో కర్నూలు లో జరిగే వివాహకార్యాక్రమానికి బయలుదేరాడు. అలాగే ఎమ్మిగనూరు లో జరుగుతున్న అంతరాష్ట్ర క్రికెట్ పోటీలలో పాల్గొని ఆరు మంది క్రీడాకారులు ఎమ్మిగనూరు నుంచి కర్నూలు కు కారులో బయలుదేరారు. అయితే గాజులదిన్నె క్రాస్ రోడ్డు దగ్గర రహదారిలో పెద్ద గుంత ఉండటంతో గమనించిన రాయచోటి సుబ్బయ్య డ్రైవర్ కారు వేగాన్ని తగ్గించి దాటుతుండగా వెనకు వైపు నుంచి అతివేగంగా వచ్చి క్రీడాకారుల కారు ఢీకొంది. దీంతో రాయచోటి సబ్బయ్య కారు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ముందరి కారులో ఉన్న ఇద్దరికి, వెనుక కారులో ఉన్న మరో ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. ఇరువు వర్గాల వారు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

పొలం కబ్జాకు యత్నం

గణేకల్లు వాసిపై కేసు నమోదు

ఆదోని రూరల్, డిసెంబరు 14, (ఆంధ్రజ్యోతి) : ఇతరులకు అమ్మిన పొలాన్ని తిరిగి కబ్జాకు ప్రయత్నించిన గణేకల్లు వాసి లోకానందపై పెద్దతుంబళం పోలీసులు కేసు నమోదు చేశారు. గణేకల్లు గ్రామానికి చెందిన లోకానంద 2015లో సర్వే నెం.214లో తన రెండెకరాల పొలాన్ని ఆదోనికి చెందిన కటికే రాజేష్‌కు విక్రయించాడు. అదే ఏడాదిలో రాజేష్ రాయచూరు జిల్లా అలనగేరి గ్రామంలో నివాసం ఉంటున్న ఆదోనికి చెందిన ఈడిగ సుమకు పొలాన్ని విక్రయించాడు. అయితే ఈడిగ సుమ ఆధీనంలో ఉన్న ఈ పొలాన్ని లోకానంద కబ్జా చేసుకోవాలని ప్రయత్నించాడు. సుమ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కర్ణాటక మద్యం పట్టివేత.. ఇద్దరి అరెస్టు



ఆలూరులో కర్ణాటక మద్యం పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

ఆలూరు రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మరకట్టు గ్రామంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఒకరిని అరెస్టు చేసి వారిని నుంచి 288 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ లలితాదేవి, నవీన్ బాబు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హత్తిబెళగల్‌లో ఓ వ్యక్తిని అరెస్టు చేసి 672 కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నాటు సారా, కర్ణాటక మద్యం నియంత్రణ కోసం ప్రత్యక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

బియ్యం లారీ బోల్తా

తుగ్గలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం నుంచి చెన్నైకి బియ్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్, క్లీనర్లకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శనివారం తెల్లవారు జామున తుగ్గలి, గిరిగిట్ల వద్ద కేజీబీవీ పాఠశాల సమీపంలో వంక వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వంకలో పడిపోయింది. కొన్ని బియ్యం రోడ్డుపాలయ్యాయని, మరికొన్ని బియ్యం నీటిలో పడిపోయాయని లారీ డ్రైవర్ తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

మంత్రాలయం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం పుణ్యక్షేత్రంలో గుర్తు తెలియని వృద్ధురాలు (60) మృతి చెందినట్లు ఎస్ఐ పరమేష్ నాయక్ తెలిపారు. శనివారం అనారోగ్యంతో మధ్వమార్గ్ కారిడార్‌లో మృతి చెందినట్లు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేస్తామని చెప్పారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

● అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా టీడీపీ మద్దతుదారుల ఏకగ్రీవ ఎన్నిక ● పలుచోట్ల ఎంపీ, ఎమ్మెల్యే వర్గాల మధ్య పోటీ


జూపాడుబంగ్లా: పరమేశ్వరరెడ్డికి డిక్లరేషన్ పత్రం ఇస్తున్న ఎన్నికల అధికారి

ఆత్మకూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలంలో మొత్తం 8 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 7 చోట్ల ఎన్నికలు ఏకగ్రీవం కాగా ఒకచోట ఓటరు జాబితా సక్రమంగా లేకపోవడంతో ఎన్నిక వాయిదాపడింది. కాగా ముందుగా వీఆర్ఎస్పీ-1,2,3,4 సాగునీటి సంఘాలకు సంబంధించి ఒక్కోదానికి 12టీసీల చొప్పున ఎన్నికలు జరగ్గా అమలాపురం అశువాగు, ఇందిరేశ్వరం మాచా వీరప్ప చెరువు, కరివేన చెరువులకు సంబంధించిన సాగునీటి సంఘాలకు ఒక్కోదానికి 6టీసీల చొప్పున ఎన్నికలు జరిగాయి. అన్ని టీసీల్లో ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో ఆయా సాగునీటి సంఘాల టీసీలు అధ్యక్షులును, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్ఎస్పీ-1 అధ్యక్షుడిగా మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పఠాన్ యూసూఫ్, వీఆర్ఎస్పీ-2 అధ్యక్షుడిగా కేవీ రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా లింగస్వామి, వీఆర్ఎస్పీ-3 అధ్యక్షుడిగా సోంపల్లి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కర్నాట శ్రీరాములు, వీఆర్ఎస్పీ-4 అధ్యక్షుడిగా ఎ.సరస్వతి, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అమలాపురం అసువాగు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా షేక్ ఇబ్రహీం, ఉపాధ్యక్షుడిగా చిన్నలింగన్న, ఇందిరేశ్వరం మాచా వీరప్ప చెరువుకు అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా రమేష్ యాదవ్, కరివేన చెరువుకు అధ్యక్షుడిగా ప్రదీప్ రావు, ఉపాధ్యక్షుడిగా చిన్నవీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని చోట్ల టీడీపీ మద్దతుదారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా బైర్లూటిలోని గోసాయికట్ట చెరువుకు సంబంధించి ఓటరు జాబితా సక్రమంగా లేకపోవడం వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

బండిఆత్మకూరు: మండలంలోని తెలుగుగంగ సాగునీటి సంఘం-7కు పెద్దబాలన్ననాయక్, 8వ నెంబర్‌కు నాగశేషారెడ్డి, 9వ నంబర్‌కు మనోహర్‌చౌదరి, 10వ నంబర్‌కు లింగేశ్వరరావు, 11వ నంబరుకు ఈశ్వరరెడ్డి, 12కు షేక్ కలాం, 13కు విజయభాస్కర్, 14 సుబ్బలక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్దదేవళాపురం ఎర్రచెరువుకు నాగలక్ష్మమ్మ, చిన్నదేవళాపురం తుమ్మల చెరువుకు ఎల్.వెంకటేశ్వర్లు, నారాయణాపురం బ్యాహ్మణచెరువుకు పాల శంకర్, కొత్త చెరువుకు నారాయణ అలియాస్ పాపయ్య, సంతజూటూరు చందనపు చెరువు రామలింగారెడ్డి, లింగాపరం పోతచెరువు షేక్ బాబు, కొత్తచెరువుకు రామకృష్ణారెడ్డి, జీసీపాలెం నెమిళ్ళకుంట చెరువుకు వెంకటసుబ్బయ్య, కడమలకాల్వ ప్రేమ చెరువుకు కళావతమ్మ, రామాపురం ఆముదాల చెరువుకు బాలిరెడ్డి. బండిఆత్మకూరు చిన్నచెరువుకు సుధాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కెసీకెనాల్ నీటిసంఘం 12కు సుజాత, 16కు రాజేశ్వరరెడ్డి, 18కు బి.సుబ్బారెడ్డి, 19కు హిందుశేఖర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నంద్యాల రూరల్: మండలంలోని చివరి ఆయకట్టుకు సైతం నీరు అందిస్తామని మిట్నాల గ్రామ సాగునీటి సంఘ అధ్యక్షులు చిలుకూరి రవిబాబు తెలిపారు. నంద్యాల మండలంలో మైనర్ ఇరిగేషన్, కేసికెనాల్, ఎస్ఆర్బీసీ పరిధిలో 12 సాగునీటి సంఘాలు ఉన్నాయి. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో కూటమి అభ్యర్థులు అన్ని సంఘాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. సాగునీటి సంఘాలు పలువురికి ఆనందాన్ని, మరి కొందరికి దుఃఖాన్ని మిగిల్చాయి. మేజర్ గ్రామపంచాయతీ అయిన అయ్యలూరు టీడీపీ అభ్యర్థి శంకరమ్మ తాను ప్రతిపాదించిన అభ్యర్థికి ఎన్‌వోసీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ విజయానికి కృషి చేసిన అన్యాయమే జరిగిందని కన్నీరు పెట్టారు. పోలీసులు సమయం ముగిసింది అని చెప్పడంతో అక్కడ నుంచి వెనుదిగారు. ఈ తరహా ఘటన చాపిరేవుల గ్రామంలో సైతం జరిగింది.


నందికొట్కూరు: ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర దంపతులను సన్మానిస్తున్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు

నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఎంపీ డా.బైరెడ్డి శబరి వర్గాల మధ్య పోటీ జరిగింది. నియోజకవర్గంలోని 21 మేజర్, మైనర్ సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో రెండు సంఘాలకు మినహా మిగిలిన 17 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. మిగిలిన నాలుగు స్థానాల్లో కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి, గువ్వలకుంట్ల చెరువుల నీటి సంఘాలకు కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి. మిడ్తూరు మండలంలోని తలముడిపి, జలకనూరు చెరువులకు ఆయా గ్రామాల రైతులు అడ్డు చెప్పడంతో ఎన్నికలను బహిష్కరించారు. నియోజకవర్గంలోని జూపాడుబంగ్లాలో 5, కొత్తపల్లిలో 3, మిడ్తూరు మండలంలో 2, పాములపాడులో 3 సాగు నీటి సంఘాలకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవం అయిన అన్ని స్థానాలు ఎమ్మెల్యే వర్గానికి చెందిన వారే కావడం విశేషం. అందులో 13 నీటి సంఘాలు ఏకగ్రీవం కాగా పగిడ్యాల మండలంలోని మూర్వకొండ, ముచ్చుమర్రి, పాములపాడు నీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ముచ్చుమర్రి, మూర్వకొండ సాగునీటి సంఘాలకుఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఈ మూడింటిలో ఒకటి ఎంపీ వర్గం వారు కైవసం చేసుకోగా, మరో స్థానంలో ఎమ్మెల్యే వర్గం విజయం సాధించగా, పాములపాడులో ఛైర్మన్ ఎమ్మెల్యే వర్గానికి రాగా, వైస్ ఛైర్మన్‌గా ఎంపీ వర్గానికి చెందిన వారు కైవసం చేసుకున్నారు.

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు మండలంలో కేసీకెనాల్ మూడవ విభాగం మూరవకొండ నీటితీరువా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఇందులో గెలుపొందిన నాయకులను నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి ఘనంగా సాన్మనించి అభినందించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే, మాండ్రలను గజమాలతో సన్మానించారు. నందికొట్కూరు మండలంలోని కేసీకెనాల్ మూడవ విభాగం కింద మద్దిగట్ల, బిజినవేముల, నాగటూరు, కొణిదేల, మూరవకొండ గ్రామాల కు చెందిన 12 టీసీలుగా విభజించారు. ఇందులో 12 టీసీ మెంబర్లకు గానూ 6 టీసీలకు ఎన్నికలు జరగగా, మిగిలిన ఆరు టీసీలు ఏకగ్రీవమయ్యాయి. రుద్రవరం చంద్రశేఖర్‌ను ప్రెసిడెంట్‌గా, మాదక్కగారి వెంకటనాయుడును వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ తదితరులు పరిశీలించారు.

బైరెడ్డి, మాండ్ర గ్రూపుల మధ్య పోటీ

నందికొట్కూరు మండల పరిధిలోని కేసీ కెనాల్ మూడో విభాగం మూరవకొండ నీటితీరువా ప్రెసిడెంట్ ఎన్నికల్లో 12 టీసీలుండగా అందులో ఆరు టీసీలు ఏకగ్రీవం అయ్యాయి. బైరెడ్డి వర్గం వారు మూడు, మాండ్ర వర్గం వారికి మూడు టీసీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన ఆరు టీసీలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు జరిగిన ఆరు టీసీలలో ఐదు టీసీలు మాండ్ర వర్గం కైవసం చేసుకోగా ఒక్కటి మాత్రమే బైరెడ్డి వర్గం గెలుచుకొంది.


ఆత్మకూరు మండలంలోని ఇందిరేశ్వరంలో డిక్లరేషన్ అందుకున్న దృశ్యం


గడివేముల: ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు

జూపాడుబంగ్లా: పారుమంచాల, వీరాపురం, తంగడంచ, మండ్లెం చిన్ననీటి పారుదల చెరువులకు సంబంధించి ఆరు టీసీల చొప్పున, కేసీ కాలువ 12 టీసీలను అధికార పార్టీ తెలుగుదేశం కైవసం చేసుకుంది. కేసీ కాలువ 5వ డీసీ అధ్యక్షుడిగా పరమేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చంద్రేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పారుమంచాల చెరువు అధ్యక్షుడిగా ఉమామహేశ్వరుడు, ఉపాధ్యక్షుడిగా చిన్నరంగస్వామి, అదే గ్రామంలో వీరాపురం చెరువు అధ్యక్షుడిగా మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నాగేంద్రగౌడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండ్లెం చెరువు అధ్యక్షుడిగా సురేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస రెడ్డి, తంగడంచ చెరువు అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కొత్తపల్లి: మండలంలో 54 టీసీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 47 టీసీలు ఏకగ్రీవం కాగా, 3 టీసీలకు ఎన్నికలు జరగగా, కోరం లేక 4 టీసీలు వాయిదా వేసినట్లు కొత్తపల్లి ఎన్నికల అధికారి ఎంపీడీవో మేరీ, గువ్వలకుంట్ల ఎన్నికల అధికారి సువర్చల తెలిపారు. శివభాష్యం ప్రాజెక్టు పరిధిలోని కొత్తపల్లి డబ్ల్యూయూఏ-5లో 12 టీసీలకుగాను 8 టీసీలు ఏకగ్రీవం కాగా, 4 టీసీలకు కోరం లేక వాయిదా పడ్డాయి. అలాగే గోకవరం డబ్ల్యూయూఏ-6లో 12 టీసీలూ ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్షుడిగా టి.షమీవుల్లా అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా కట్టుబడి నూర్ అహ్మద్ ఎన్నికయ్యారు. గువ్వలకుంట్ల డబ్ల్యూయుఏ-7లో 12 టీసీలకు గానూ 9 ఏకగ్రీవం కాగా, 3 టీసీలకు ఎన్నికలు జరగగా కోరం లేక వాయిదా పడ్డాయి. శివపురం ఈర్లచెరువు అధ్యక్షుడిగా మేకల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా షేక్ షఫీవుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోకవరం మల్లెలమ్మ చెరువు అధ్యక్షుడిగా పోచా రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా బీవీ శివారెడ్డి, గోకవరం మొండికట్ట చెరువు అధ్యక్షుడిగా చంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా మాడుగుల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పగిడ్యాల: ముచ్చుమర్రి, పగిడ్యాల, సంకిరేణిపల్లె, లక్ష్మాపురం, ప్రాతకోట గ్రామాలలోని కేసీ కాలువ పరిధిలో 12 టీసీలకు గానూ 10 టీసీలకు ఎన్నికలు జరిగాయి. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే జయసూర్య వర్గీయుల మధ్య పోటీ నెలకొంది. ఎంపీ వర్గీయులు 1,2,3 టీసీలు ఏకగ్రీవం చేసుకోగా, 4,5,8 టీసీలకు జరిగిన ఎన్నికల్లో ఎంపీ వర్గీయులు గెలుపొందారు. 6,7,9, 12


కొత్తపల్లి: శివపురంలో డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న అధికారి

టీలను ఎమ్మెల్యే వర్గీయులు ఏకగ్రీవం చేసుకున్నారు. 10వ టీసీకి సంబంధించి ఒకే రైతు రావడంతో అక్కడ వాయిదా వేశారు. 11వ టీసీకి సంబంధించి నామినేషన్ వేసేందుకు ఇరువర్గీయుల వారు అలస్యంగా కేంద్రానికి రావడంతో పోలీసులు లోపలికి అనుమతించలేదు. చెర్మన్, వైస్ చెర్మన్ పదవుల కోసం ఎంపీ, ఎమ్మెల్యే వర్గీయులు మధ్య వివాదం తలెత్తింది. వైస్ చెర్మన్ ఎమ్మెల్యే వర్గీయులకు ఇవ్వాలంటూ పట్టుబట్టడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఎమ్మెల్యే వర్గీయులు చెర్మన్, వైస్ చెర్మన్ ఎన్నికలను బహిష్కరించి బయటకు వెళ్లారు. ఎంపీ వర్గానికి చెందిన ఆరుగురు టీసీలు కలిసి తలముడిపి చిన్నస్వామిని చెర్మన్‌గా, నాగేశ్వరరెడ్డిని వైస్ చెర్మన్‌గా ఎన్నుకున్నారు.

పాములపాడు: వేంపెంటలో నీటి సంఘం ఛైర్మన్‌గా అల్‌ఫ్రెడ్, వైస్ ఛైర్మన్‌గా లక్ష్మీశ్వర్, వాడాల ఛైర్మన్‌గా శంకర్, వైస్ ఛైర్మన్‌గా శ్రీనివాసులు, మద్దూరు ఛైర్మన్‌గా తిమ్మారెడ్డి, వైస్ ఛైర్మన్‌గా జయరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాములపాడు డబ్ల్యూయూఏ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేల వర్గీయుల మధ్యే పోటీ నెలకొంది. ఎమ్మెల్యే వర్గంలో ఏడుగురు, ఎంపీ వర్గీయులు 5 మంది టీసీలు ఉన్నారు. కాగా ఎమ్మెల్యే వర్గానికి చెందిన నలుగురు అసమ్మతి టీసీలు ఎంపీ వర్గంవారితో చేతులు కలిపారు. దీంతో ఎమ్మెల్యే వర్గీయుడు పింజరి చిన్న గోకారిని ఛైర్మన్‌గా, ఎంపీ వర్గీయుడు కురువ వెంకటేశ్వర్లును వైస్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. కాగా ఈ ఎన్నికపై కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు మళ్లీ ఎన్నిక నిర్వహించారు. కాగా 8 ఓట్లతో మళ్లీ చిన్న గోకారి, వెంకటేశ్వర్లు గెలుపొందారు.

గడివేముల: మండలంలోని 5 నీటి సంఘాలకు గానూ అన్నిట్లో టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొర్రపోలూరు నీటి సంఘం అధ్యక్షుడిగా


నంద్యాల రూరల్: ఎన్‌వోసీ కోసం ఎదురు చూస్తున్న శంకరమ్మ

ఎన్నికల బహిష్కరణ

మిడుతూరు: తలముడిపికి చెందిన ఎర్ర చెరువు, తలముడిపి, మంచాలకట్ట గ్రామాలకు చెందిన మద్దిలేరు చెరువు, జలకనూరు గ్రామానికి చెందిన మద్ది గుండం చెరువు, చింతలపల్లి, ఖాజీపేట గ్రామాలకు చెందిన పోచావాగు చెరువులకు నీటి సంఘం ఎన్నికలు నిర్వహిం చారు. మద్దిగుండం చెరువుకు చెందిన జలనూరు రైతులు ఎన్నికలను బహిష్కరించారు. మద్దిగుండం చెరువు నుంచి పక్క గ్రామాల నాన్ ఆయకట్టు రైతులు గత ఐదేళ్ల నుంచి అక్రమంగా నీటిని వాడు కోవడం వల్ల జలకనూరు గ్రామ రైతులకు చెరువు నీరు తగ్గి నష్టపోవడం వల్ల ఎన్నికలను బహిష్కరించినట్లు రైతులు తెలిపారు. న్యాయం జరిగిన తరువాత ఎన్నికలు జరపాలని జలక నూరు రైతులు పోలింగ్ కేద్రం వద్ద ఎన్నికలను బహిష్క రించి నిరసన వ్యక్తం చేశారు. తలముడిపిలో పోలింగ్ కేంద్రం వద్ద ఎర్రచెరువుకు చెందిన ఆయకట్టు రైతులు రెండు వర్గాలు ఏర్పడి పోలింగ్ కేంద్రం వద్ద ఒక వర్గం వారు ఎన్నికలు నిలిపివేయాలని, మరొక వర్గం వారు ఎన్నిలు జరపాలని ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి మధ్యాహ్నం 12 గంటల సమయం అయినా నామినేషన్ వేయలేదు. డీఎస్పీ రామంజినాయక్, ఎస్ఐ ఓబులేసు తలముడిపి గ్రామం చేరుకుని ఇరు వర్గాలకు నచ్చజెప్పి పంపారు. మతముడిపి, మంచాలకట్ట గ్రామాలకు చెందిన మద్దిలేరు చెరువుకు మంచాలకట్టకు చెందిన వంగాల మురళి మోహన్ రెడ్డిని ఛైర్మన్‌గా, శివమల్లయ్యను వైస్ ఛైర్మన్‌గా రైతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చితలపల్లి, ఖాజీపేట గ్రామాలకు చెందిన పోచావాగు చెరువుకు ఖాజీపేటకు చెందిన కైప సీతారామిరెడ్డిని ఛైర్మన్‌గా, వెంకటేశ్వర్లును వైస్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు.


మహానంది: వెంకట సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేణుమాధవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిందుకూరు కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడిగా పంట రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాచమల్లు శివశంకర్, కొరటమద్ది కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడిగా యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెద్ద అంక్కన్న, కరిమద్దెల కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడిగా ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, గడిగరేవుల ఎంఐ ట్యాంకు, కుందూ ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడిగా అంగజాల శ్రీనివాసయాదవ్, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వెలుగోడు: వెలుగోడు పట్టణంలోని తెలుగుగంగా డబ్ల్యూయూఏ-1కు అధ్యక్షుడిగా నాగశేఖర్, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, 2వ డబ్ల్యూయూఏకు అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహేంద్రనాథ్‌రెడ్డి, డబ్ల్యూయూఏ-3కు అధ్యక్షుడిగా మద్దెల శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిన్నసత్యాలు, 4వ డబ్ల్యూయూఏకు అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుళాయిస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డబ్ల్యూయూఏ-5కు అధ్యక్షుడిగా బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాంపుల్లయ్య, 6కు అధ్యక్షుడిగా వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కేసీసీ 11కు అధ్యక్షుడిగా రామలింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీరాములు, 17కు అధ్యక్షుడిగా ఆదినారాయణరెడ్డి ఉపాధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి, వెలుగోడు రామసముద్రం చెరువు అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈదుల చెరువుకు అధ్యక్షుడిగా తెలుగు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ ఖదీర్, బోయరేవుల వీరసముద్రం చెరువు అధ్యక్షుడిగా రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, మోతుకూరు చెవిటి మల్లాలమ్మ చెరువు అధ్యక్షుడిగా బోయపెద్ద రాజు, ఉపాధ్యక్షుడిగా విష్ణువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మహానంది: తమ్మడపల్లి ఇంజవాణి చెరువు అధ్యక్షుడిగా మలికిరెడ్డి వెంకటమహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సుబ్బయ్య, గోపవరం బైరవాణి చెరువు అధ్యక్షుడిగా కశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా గంగసాని బాల వెంకటరెడ్డి, గాజులపల్లి అంకిరెడ్డి చెరువు అధ్యక్షుడిగా నల్లసర్వ పుల్లయ్య, ఉపాధ్యక్షుడిగా బి. భాస్కర్‌రెడ్డి, బసాపాపురం పెద్ద చెరువు అధ్యక్షుడిగా మంటినూనే అమీర్‌బాషా, ఉపాధ్యక్షుడిగా తోట చిన్నవెంకట సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదు తెలుగుగంగ ప్రాజెక్టులకు సంభంధించిన అధ్యక్షుడి, ఉపాధ్యక్షులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుక్కాపురం 16 నీటి సంఘం అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా శివమౌళి, 15వ నీటి సంఘం అధ్యక్షుడిగా హరిప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బోయ రామచంద్రుడు, 17వ నీటి సంఘం అధ్యక్షుడిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్య క్షుడిగా మంజులాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోపవరం-1 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చింతం క్రాంతికుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా నంద్యాల వీర శేఖర్‌రెడ్డి, గోపవరం-2 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా అశోక్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.మహేశ్వరుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గోస్పాడు: మండలంలోని ఆరు డబ్ల్యూయూఏలకు గానూ అన్ని ఏకగ్రీవమయ్యాయి. మండలం నుంచి అధ్యక్షులుగా కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, శీలం భాస్కరరెడ్డి సుబ్బారావు, చంద్రశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చిన్న నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రామేశ్వరరెడ్డి, రామసుబ్బయ్య, మహేశ్వర రెడ్డి, విశ్వనాథరెడ్డి, శివరామరెడ్డి ఎన్నికయ్యారు. ట


పగిడ్యాలలో డిక్లరేషన్ పత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారులు


గోస్పాడు: తులసీశ్వరరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు


వెలుగోడులో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారి


బండిఆత్మకూరు:పెద్దబాలన్న నాయక్‌కు ఎన్నిక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి


పాములపాడులో డిక్లరేషన్ ఫారాలను అందజేస్తున్న ఎన్నికల అధికారులు

జాతీయ లోక్ అదాలత్‌లో 150 కేసుల పరిష్కారం

ఆత్మకూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టు నందు నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో 150 కేసులను పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు కోర్టు పరిధిలోని ఆత్మకూరు, వెలుగోడు, కొత్తపల్లి, పాములపాడు పోలీసుస్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులతో పాటు బ్యాంకు కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా బ్యాంకులకు సంబంధించి 24కేసులను పరిష్కరించి రూ.8.63లక్షలు, మున్సిపాలిటీకి సంబంధించి 8 కేసులను పరిష్కరించి రూ.4లక్షలు, ఎన్టీసీ 71 కేసులకు సంబంధించి రూ.20800, ఎక్సైజ్ కేసులు 24 పరిష్కరించి రూ.1,61,500 వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడం జరిగింది. అలాగే 23 ఐపీసీ కేసులను పరిష్కరించినట్లు వెల్లడించారు. న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రైతు బజారు తనిఖీ

నంద్యాల రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనివాససెంటర్ రైతుబజార్‌ను జిల్లా మార్కె టింగ్, అగ్రిట్రేడ్ అధికారి అబ్దుల్ రెహమాన్ శనివారం తనిఖీ చేశారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. రైతులు రైతుబజార్‌లోని దుకాణాలో ఉత్పత్తులను అమ్ముకోవాలని కోరారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు ప్రజలకు కూరగాయలు అందించాలని ఆదేశించారు. శ్రీనివాసనగర్ రైతుబజార్‌లో 70 దుకాణాలకు గాను 30 దుకాణాలు కాలీగా ఉన్నాయని, అలాగే టెక్కె రైతుబజార్‌లో 14 షాపులకు గానూ 2 కాలీగా ఉన్నాయన్నారు. త్వరలో అన్ని దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వైభవంగా దత్త జయంతి

ఆత్మకూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలో వెలసిన షిర్డీసాయిబాబా ఆలయంలో శనివారం దత్తజయంతి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయంలో 6గంటలకు కాకడ హారతి, 7.30గంటలకు సాయి నాథుడికి నవవిధ అభిషేకాలు, పుష్పార్చన పూజాదికాలను శాస్త్రోక్తంగా జరిపారు. అదే విధంగా 8.30 గంటలకు దత్తాత్రేయ స్వామి ప్రదక్షిణలు, 10.30గంటలకు సాయిసత్య వ్రతాన్ని నిర్వహించారు. దంపతులు సామూహిక వ్రతంలో పాల్గొని దత్తత్రేయుడి సేవలో తరించారు. అలాగే రాత్రి 7గంటల నుంచి 8.30గంటల వరకు సాయి బాబా భజన మండలి వారిచే భజన కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా అర్చకులు దత్తజయంతి ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఆ తర్వాత రాత్రి 8.45గంటలకు పల్లకిసేవ, 9.00గంటలకు శేజాహారతితో పాటు మహామంగళహారతి గావించి ఉత్సవ క్రతువుకు ముగించారు. కాగా ఈవేడుకను పురస్కరించుకుని మధ్యాహ్నం ఆలయానికి విచ్చేసిన భక్తాదులందరికి ఆలయ కమిటీ అన్నదాన వితరణను చేపట్టింది. ఇదిలావుంటే దత్తజయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని సాయినాథున్ని విశేష పుష్పాలంకరణతో తీర్చిదిద్దారు.

14విడియు2.పూజల్లో పాల్గొన్న భక్తులు
భక్తిశ్రద్ధలతో దత్తజయంతి

వెలుగోడు: వెలుగోడు పట్టణంలో సాయిబాబా ఆలయంలో దత్తజయంతిని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాకడ హారతి, అభిషేకం, హారతి, భజన, పల్లకి సేవ, శేజ్ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

18న ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

నంద్యాల కల్చరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నంద్యాలలో వెలసిన ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానంలో ఈనెల18వతేదీన కోదండ రాముల ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహిస్తు న్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేణునాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, శాసన మండలి సభ్యులు ఇసాక్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాబున్నిసా, దేవదాయ శాఖ ఉపకమిషనర్ గురు ప్రసాద్, దేవదాయశాఖ జిల్లా అధికారి మోహన్, 41వవార్డు కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి హాజరువుతారన్నారు. భక్తు లు పెద్దఎత్తున పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మహానందిలో సినీ నటుడు శివమ్



మహానంది, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రానికి శనివారం దైవదర్శనం కోసం సినటీ నటుడు శివమ్ వచ్చారు. ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకు పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో సరియైన గుర్తింపు లభించిందని సినీ నటుడు శివమ్ తెలిపారు.

రేపటి నుంచి తిరుప్పావై దివ్య ప్రవచనాలు

నంద్యాల కల్చరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, ఆళ్వార్ దివ్య ప్రభంధ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో ఈ నెల 16నుంచి జనవరి 13వ తేదీ వరకు ప్రతి రోజు సాయంతరం 7గంటలకు తిరుప్పావై ప్రవచనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య తెలిపారు. ఈ ఆధ్యాత్మికప్రవచనా కార్యక్రమానికి వాఖ్యాతగా మధువాగ్వసంత, వాక్సుధానిధి, టీడీడీ బ్రహ్మోత్సవాల వాఖ్యాత డా.దివి హయగ్రీవాచార్యులు వ్యవహరించనున్నారు.

సంజీవన గర్ కోదండ రామాలయంలో ఈనెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు భగవత్ సేవాసమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య, సభ్యులు దేవరశెట్టి శ్రీనివాస్, పార్థసారధికృష్ణ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 19వతేదీ గురువారం అలంకారప్రియుడు, ప్రసాద ప్రియుడు అను మహా విష్ణువుకు పులిహోర రాశిగా పోసి నైవేద్యంగా సమర్పించు దివ్యసేవయే "తిరుప్పావడసేవ" 20న అష్టోత్తర శతకలశాలతో అభిషేకం (108 నామాలతో) " అష్టోత్తర శతకలశాభిషేకం", 26వతేదీన గురువారం గోదాదేవి అమ్మవారికి ప్రీతికరమైన కూడారై నివేదన కార్యక్రమం "లక్షతులసిపూజ-కూడారై" పూజా కార్యక్రమం, 28వతేదీ శనివారం ఉభయ దేవేరులతో ధివ్యదర్శనాన్ని కల్గించే 'ఊంజల సేవ', 10 వతేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం, 13వతేదీ గోదాదేవి సమేత రంగనాథస్వామి దివ్య కళ్యాణోత్సవం, 14వ తేదీ మహారథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భగవత్ సేవాసమాజ్ కమిటి సభ్యులు తెలిపారు.

కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు

గడివేముల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్వేసి బాటవద్ద ఉన్న కాశీరెడ్డినాయన ఆలయంలో శనివారం 29వ ఆరాదన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. నిర్వాహకులు ద్వారం రామసుబ్బారెడ్డి, హైమావతమ్మలు హోమం నిర్వహించారు. స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తాం: బీసీ


వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న మంత్రి బీసీ

బనగానపల్లె, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను మంత్రి బీసీ నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. చిన్న సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన



కరెంటు బిల్లులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

డోన్ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సర్దు బాటు పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం తగదని సీపీఎం పట్టణ మండల కార్యదర్శులు కోయల కొండ నాగరాజు, నక్కి శ్రీకాంత్ అన్నారు. శనివారం పట్టణంలోని బేతంచెర్ల రోడ్డులో విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా ఆందళన కార్యక్రమం చేపట్టారు. కరెంటు బిల్లులను దహనం చేశారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు నక్కి హరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'పెన్షనర్ల డేను విజయవంతం చేయండి'

డోన్ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ఈ నెల 17న నిర్వహించనున్న పెన్షనర్స్ డేను విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు కేఎస్ భానుసింగ్ కోరారు. శనివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను సన్మానిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సుబ్బరాయుడు, దాసప్ప, గాలయ్య, లోకనాథరెడ్డి, రామదాసు రెడ్డి ఉన్నారు.

రాజనగరంలో మెగా వైద్య శిబిరం

శిరివెళ్ల, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుంప్రమాన్‌దిన్నె మజారా గ్రామమైన రాజనగరం జడ్పీహెచ్‌ఎస్‌లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), నిరంజన్ శృంగవరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22న రెండు రోజులపాటు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శృంగవరపు విజయ్ కుమార్, మాలపాటి పుల్లయ్య చౌదరి శనివారం తెలిపారు. హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, కర్నూలు మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరాన్ని శిరివెళ్ల, దొర్నిపాడు, ఆళ్లగడ్డ మండలాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయొద్దు


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె , డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ కాల్వల్లో చెత్తా చెదారం వేయొద్దని టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ సూచించారు. బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా పలు ప్రాంతాల్లో పర్యటించి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను గురించి ప్రజలకు వివరించారు. కాల్వల్లో చెత్తాచెదారం వేయరాదని అవగాహన కల్పించారు. బనగానపల్లెను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీనాయకులు టంగుటూరు శ్రీనయ్య, రాయలసీమ సలాం, హర్షద్, అధిక సంఖ్యలో టీడీపీయూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సార్బీసీ పంట కాల్వలను అభివృద్ధి చేయాలి


మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని సన్మానిస్తున్న సాగునీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్లు

బనగానపల్లె , డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శిథిలావస్థలో ఉన్న పంట కాల్వలను అభివృద్ధి చేయాలని తమ్మడపల్లె ఎస్సార్బీసీ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు రామకృష్ణను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కోరారు. శనివారం బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఊయలసేవ

బనగానపల్లె , డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందవరం చౌడేశ్వరి మాత ఆలయంలో శనివారం రాత్రి పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపాలంకరణ, పల్లకిసేవ, ఊయలసేవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి సిబ్బంది, బెంగుళూరుకు చెందిన మహేశ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి క్షేత్ర ఆదాయం రూ.4.44 లక్షలు

బేతంచెర్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆర్ఎస్ రంగాపురంలో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి క్షేత్ర ఆదాయం రూ. 4.44 లక్షలు సమకూరినట్లు ఉప కమిషనర్, ఆలయ నిర్వహణాధికారి రామాంజనేయులు శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన నవీన్ తాత శాంతన్న, ఆయన సతీమణి మల్లమ్మ జ్ఞాపకార్థం రూ.1,11,111లు విరాళాన్ని అందజేశారని ఈవో తెలిపారు.

వైభవంగా కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు

కొలిమిగుండ్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రమైన కొలిమిగుండ్ల, నందిపాడు గ్రామాల్లో వెలసిన కాశి రెడ్డి నాయన ఆలయాల్లో ఆరాధన మహోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ఆలయ నిర్వాహకులు పేరం బయ్యపురెడ్డి, నందకిశోర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు చేశారు. ఆలయ అర్చకులు మహేష్ శర్మ, నరసింహప్రసాదు పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం రాత్రికి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామంలో శనివారం కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం కాశి రెడ్డి నాయన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. వివిధ జిల్లాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సీఐ హనుమంతనాయక్ బందోబస్తు నిర్వహించారు.


హనుమంతుగుండంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్న అధికారులు


రిటర్నింగ్ అధికారి నుంచి డిక్లరేషన్ పత్రాలు అందుకుంటున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులు పద్మనాభం, సావిత్రి


డిక్లరేషన్ అందుకుంటున్న హరివరం గ్రామ సాగునీటి సంఘం అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

- అత్యధిక స్థానాలు టీడీపీ మద్దతుదారులు కైవసం

డోన్ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మీద టీడీపీ మద్దతుదారులు ఎన్నికయ్యారు. డోన్ మండలంలోని వెంకటాపురం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పెరుగు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉడుములపాడు సంఘం అధ్యక్షుడుగా మాదాసు స్వర్ణలత, వైస్ ప్రెసిడెంటుగా తన్నీరు గౌతమిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి వ్యవహరించారు. కాగా, వెంకటాపురం, ఉడుములపాడు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు , డైరెక్టర్లు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

ప్యాపిలి : మండలంలోని ఏనుగుమర్రి సాగు నీటి సంఘానికి అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్య క్షురాలిగా వెంకటరమణమ్మ, వెంగళాంపల్లి సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వెంకటరాముడు, కళావతి, ఊటకొండ సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పాపయ్య, ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు శ్రీనివాసరావు, భారతి, బాలక్రిష్ణుడు వ్యవహరించారు. ఎన్నికలను డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆయన వెంట సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్‌ఐ మధుసూధన్ పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని 11 సాగునీటి సంఘాలు, 108 టీసీలకు శనివారం ఆయా పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ వర్గీయులు నామినేషన్లు వేశారు. ముత్యాలపాడు, చింతలచెరువు, డి.వనిపెంట చెరువుల అధ్యక్షులు, కేసీ కాలువ, టీజీపీ, వక్కిలేరు చైర్మన్ పదువులను టీడీపీ కైవసం చేసుకుంది. ముత్యాలపాడు చెరువు అధ్యక్షుడిగా ఇండ్ల గోపాల్‌రెడ్డి, డి.వనిపెంట చెరువు అధ్యక్షుడిగా గోపాల్, చింతలచెరువు అధ్యక్షులుగా వెంకటరామిరెడ్డి ఎంపికయ్యారు. అలాగే తెలుగుగంగ పరిధిలో పెద్దవంగలి సాగునీటి సంఘంకు సంజీవరెడ్డి, శెట్టివీడు శ్రీరామిరెడ్డి, చింతలచెరువుకు వెంకటసుబ్బమ్మ, ముత్యాలపాడు 43వ బ్లాక్ సరస్వతమ్మ, 44వ బ్లాక్‌కు వెంకటేశ్వర్లు, పెద్దబోదనం అధ్యక్షులుగా ఐటీడీపీ తాలుకా ఉపాధ్యక్షులు శజ్జారెడ్డి, కేసీ కెనాల్ సాగునీటి సంఘం పరిధిలో మల్లేవేములకు జమాల్‌రెడ్డి, పెద్దబోదనంకు బయ్యపురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఎస్‌ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దొర్నిపాడు: మండలంలో ఆరు డబ్ల్యూయూఏ సాగునీటి సంఘం ఎన్నికలు టీడీపీ కైవసం చేసుకుంది. దొర్నిపాడు సాగునీటి సంఘం అధ్యక్షులుగా నాయనగారి అచ్చమ్మ, ఉపాధ్యక్షులుగా జవహర్‌రెడ్డి, గుండుపాపల అధ్యక్షులుగా శీలం భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నిమ్మకాయల మల్లేశ్వర్‌రెడ్డి, చాకరాజువేముల అధ్యక్షులుగా లింగుట్ల వెంకట్ నాయుడు, ఉపాధ్యక్షులుగా పూసల నాగరాజు, రామచంద్రాపురం అధ్యక్షులుగా బబ్బూరి వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కలిశల రామ్మోహన్‌రావు, కొండాపురం అధ్యక్షులుగా ఐరెడ్డి నాగలింగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా భూమా నలిని, చింతకుంట ఉపాధ్యక్షులుగా కె.హర్షవర్ధన్, డబ్ల్యూ.గోవిందిన్నె సహకార సంఘ అధ్యక్షులుగా ఏరువ ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏరువ చంద్రారెడ్డి, లు ఏకగ్రీవం అయ్యారు. వీరికి తహసీల్దార్ సుభద్ర, ఎంపీడీవో సావిత్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ, ఈవోపీఆర్డీ నాగఅనసూయ, ఎంఈవో మనోహర్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాసరావులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు.

శిరివెళ్ల : మండలంలోని కేసీ కెనాల్ పరిధిలో శిరివెళ్ల డబ్ల్యూయూఏ-28 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సంగిరెడ్డి నాగేశ్వరరెడ్డి, శిరివెళ్ల డబ్ల్యూయూఏ-29 అధ్యక్షుడిగా కమతం లక్ష్మీరెడ్డి, కోటపాడు డబ్ల్యూయూఏ-30 అధ్యక్షుడిగా చిలకల వెంకట రామపుల్లయ్య, గుంప్రమాన్‌దిన్నె డబ్ల్యూయూఏ-40 అధ్యక్షుడిగా కుందూరు మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బోయలకుంట్ల రంగరాజు చెరువు అధ్యక్షుడిగా ఈడిగ గోవింద్, శిరివెళ్ల నాగుల చెరువు అధ్యక్షుడిగా సూరా రామ, ఇసుకపల్లె తువ్వ చెరువు అధ్యక్షుడిగా కుమ్మరి వీరభద్రుడు, గంగవరం చెరువు అధ్యక్షుడిగా చెన్నారెడ్డిగారి జనార్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుగంగ పరిధిలో చెన్నూరు డబ్ల్యూయూఏ-20 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సంగిరెడ్డి మహేశ్వరరెడ్డి, చెన్నూరు డబ్ల్యూయూఏ-21 అధ్యక్షుడిగా చెన్నారెడ్డిగారి సంజీవ కుమార్‌రెడ్డి, శిరివెళ్ల డబ్ల్యూయూఏ-22 అధ్యక్షురాలిగా యామా చిన్నమ్మ, బోయలకుంట్ల డబ్ల్యూయూఏ-23 అధ్యక్షుడిగా సయ్యద్ ఖలీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉయ్యాలవాడ: మండలంలో తొమ్మిది సాగు నీటి సంఘాలను టీడీపీ మద్దతు దారులు కైవసరం చేసుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికల అయిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫామ్‌లు అందించారు. రూపనగుడి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కే. మహేశ్వరరెడ్డి, తుడుమలదిన్నె సంఘానికి పి. శివరామిరెడ్డి, కేసీకెనాల్ ఆయ కట్టు కింద ఉన్న హరివరం చానల్‌కు జి. మహేశరరెడ్డి, ఉయ్యాలవాడకు ఏ. వెంకటసుబ్బయ్య, పెద్దయమ్మనూరు డబ్ల్యూయూఏ49కి కె. నరసింహారెడ్డి, డబ్ల్యూయూఏ52కు కె. రాజేశ్వరరెడ్డి, ఎస్సార్బీసీ మాయలూరు 47 సంఘానికి ఏ. రామసుబ్బారెడ్డి, 49కి పి. రామసుబ్బారెడ్డి, అల్లూరు గ్రామానికి బి. విజయ భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారన్నారు.

బేతంచెర్ల: మండలంలోని గోర్లగుట్ట సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడుగా లింగం పద్మనాభం, ఉపాధ్యక్షులుగా మిద్దె సావిత్రమ్మలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రిటర్నింగ్ అధికారి ఫజల్ రెహిమాన్ శనివారం తెలిపారు.

బనగానపల్లె: మండలంలో మొత్తం 22 సాగునీటి సంఘాలకు గాను 13 ఎస్సార్బీసీ సాగునీటి సంఘాలు, 9 చెర్వుల సాగునీటి సంఘాలు ఉన్నాయి. ఈ మేరకు చైర్మన్‌లు, వైస్ చైర్మన్ల పేర్లను బనగానపల్లె తహసీల్దారు, ఎన్నికల అధికారి నారాయణరెడ్డి ప్రకటించారు. జుర్రేరు ప్రాజెక్టు సాగునీటి సంఘం చైర్మన్‌గా సంగు లక్ష్మీదేవి, వైస్ చైర్మన్‌గా బి.రామిరెడ్డి, పసుపుల చెర్వు అధ్యక్షుడిగా ఎం.శ్రీరాములు, వైస్ చైర్మన్‌గా వి. హేమాచారి, రామతీర్థం చెర్వు చైర్మన్‌గా షేక్ మహమ్మద్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్‌గా చిన్నరాజు, జోలాపురం చెర్వు చైర్మన్‌గా ఎస్.మధుమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా జి.నాగలక్ష్మి, మద్దిలేటి స్వామి స్ప్రింగ్ చానల్ అధ్యక్షుడిగా ఎస్. లక్ష్మీబాయి, వైస్ చైర్మన్‌గా పీ.గోవింద రాజులు, అక్కాజమ్మ చెర్వు చైర్మన్‌గా ఎన్.పెద్దబాష, వైస్ చైర్మన్‌గా నడిపి హుసేనయ్య, ఇల్లూరు కొత్తపేట స్ప్రింగ్ చానల్ చైర్మన్‌గా రామచంద్రుడు, వైస్ చైర్మన్‌గా స్వామిరెడ్డి, యనకండ్ల చెర్వు చైర్మన్‌గా సాధుల జగన్‌మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మదన్ భాస్కర్‌రెడ్డి, కైప చెర్వు అధ్యక్షుడిగా ఉప్పరి నాగమ్మ, వైస్ చైర్మన్‌గా కొంకా సుధాకర్, ఎస్సార్బీసీకి సంబంధించి ఇల్లూరు కొత్తపేట చైర్మన్‌గా సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా శ్రీనివాస రెడ్డి, తమ్మడపల్లె ఎస్సార్బీసీ సాగునీటి సంఘం చైర్మన్‌గా కెనాగిరెడ్డి, వైస్ చైర్మన్‌గా రామకృష్ణ, కైప అధ్యక్షుడిగా మోదుల్ల సత్యశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా రామగోపాల్, బనగానపల్లె సంఘం అధ్యక్షుడిగా వైపెద్దిరెడ్డి, వైస్ చైర్మన్‌గా వెంకటకృష్ణారెడ్డి, అప్పలాపురం అధ్యక్షుడిగా మహేంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా మధుసూధన్‌రెడ్డి, కైప 21 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా రఘునాథ రెడ్డి, వైస్ చైర్మన్‌గా జీ.సురేశ్ టంగుటూరు సంఘం అధ్యక్షుడిగా డి.నాగమ్మ, వైస్ చైర్మన్‌గా సురేశ్ రెడ్డి, నందవరం సంఘం అధ్యక్షుడిగా నాగలక్ష్మమ్మ, వైస్ చైర్మన్‌గా జమ్ములయ్య, వల్లంపాడు సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ చైర్మన్‌గా శివారెడ్డి, నందివర్గం సంఘం అధ్యక్షుడిగా లక్ష్మీకాంతరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, నందివర్గం 16 సాగునీటి సంఘం చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా అల్లె శివరామిరెడ్డి, బీరవోలు సాగునీటి సంఘం చైర్మన్ అల్లెగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మల్లు మద్దిలేటిరెడ్డి, నందివర్గం 14 సాగునీటి సంఘం చైర్మన్ వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్‌గా ఆళ్లనాగప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తహసీల్దారుతెలిపారు.

రుద్రవరం: మండలంలో 29 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా మాచినేనిపల్లె పెద్ద చెరువు, పేరూరు 29వ తెలుగు గంగ సాగునీటి సంఘం ఎన్నికలు వాయిదా పడినట్లు తహసీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. చెరువు సాగునీటి సంఘాల్లో మాచినేనిపల్లె చిన్న చెరువులో ఒక టీసీ, చిన్నకంబలూరు కాటమ్మ చెరువులో ఒక టీసీకి నామినేషన్లు రాలేదన్నారు. తెలుగు గంగలో చిలకలూరులో రెండు టీసీలకు, ముత్తలూరులో ఒక టీసీకి నామినేషన్లు వేయలేదు. బీరవోలులో రెండో టీసీలో ఓటర్లు లేరు.

తెలుగుగంగలో భాగంగా 24వ సాగునీటి సంఘం బీరవోలు చైర్మన్‌గా రామలింగారెడ్డి, కోటకొండ చైర్మన్‌గా నాగయ్య, ఎల్లావత్తుల చైర్మన్‌గా తలారి శివుడు, శ్రీరంగాపురం చైర్మన్‌గా నరసింహారెడ్డి, పెద్దకంబలూరు చైర్మన్‌గా రమణ, వెలగలపల్లె చైర్మన్‌గా రామిరెడ్డి, చిలకలూరు చైర్మన్‌గా రజాక్, రుద్రవరం-1 చైర్మన్‌గా చంద్రశేఖర్, రుద్రవరం-2 చైర్మన్‌గా జ్వాలా చిన్న నరసింహుడు, ముత్తలూరు చైర్మన్‌గా ఎల్‌వీ రంగనాయకులు, నర్సాపురం చైర్మన్‌గా నాగ సురేష్, ఆలమూరు చైర్మన్‌గా ఉమామహేశ్వరుడు ఎన్నికయ్యారు.

సంజామల: మండలంలోని ప్రధానమైన ఆరు చెరువుల సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ముత్యాలవాగు చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రామగురప్ప, నొస్సం చైర్మన్‌గా గాధంశెట్టి లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షురాలిగా ముద్రబోయిన సుబ్బమ్మ, అక్కంపల్లె చైర్మన్‌గా గుర్కా వీరాంజనేయ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణా రెడ్డి, గొంద్రవాగు కాజాల చైర్మన్‌గా కేశవ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బాల తిమ్మయ్య, హోత్రమాన్‌దిన్నె చైర్మన్‌గా బైరి చెన్నయ్య ఉపాధ్యక్షుడిగా శివలక్ష్మమ్మ, రామభద్రునిపల్లె అధ్యక్షుడిగా బి. వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడిగా గొల్ల లక్ష్మీ పెద్దయ్య ఎన్నికయ్యారు. ఎస్ఆర్‌బీసీ సంఘం అధ్యక్షుడుగా శ్యామ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పరమేశ్వర రెడ్డి, 31వ సంఘం అధ్యక్షుడిగా గాలి వెంకట రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎరుకలి రెడ్డి, 33వ సంఘానికి తలారి మల్కి ఉసేన్, ఎం. వెంకట శివయ్య, 45వ సంఘానికి కె. నాగేంద్రమ్మ, పెద్ద దస్తగిరి రెడ్డి, 40వ సంఘానికి దుబ్బా గోవింద రెడ్డి, బోయ శీను, 41వ సంఘానికి గరిగె వెంకట సుబ్బయ్య, మారుతి రెడ్డి, 42వ సంఘానికి జయ భారత్ రెడ్డి, మౌళాలి రెడ్డి, 43వ సంఘానికి ఆరికట్ల రాజగోవింద రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, 44వ సంఘానికి కాట్రెడ్డి పక్కీరారెడ్డి తెలుగు నాగమ్మ, మైలవరం సంఘానికి శివ సుబ్బరాయుడు, వెంకటకృష్ణా రెడ్డి ఎన్నికయ్యారు. సంజామల 33వ బ్లాక్ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా మల్కి ఉసేన్, వెంకట శివయ్య ఎన్నికయ్యారు.

అవుకు: మండలంలో ఎస్సార్బీసీ, చెరువుల ఆయకట్టు కింద 13 నీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూయూఏ) ఉండగా 12 సాగునీటి సంఘాలకు టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన ఉప్పలపాడు గ్రామ సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా పడింది. ఎస్సార్బీసీ పరిధిలోని గుండ్లశింగవరం సంఘం అధ్యక్షుడుగా జి.సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడుగా డి.నాగశేషమ్మ, గుండ్లశింగవరం అధ్యక్షుడుగా కె. నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఎం. రఘునాథరెడ్డి, అవుకు అధ్యక్షుడిగా ఎం.సాయికిరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా వై.చిన్నకంబయ్య, శివవరం అధ్యక్షుడుగా కాట్రెడ్డి పరమేశ్వరమ్మ, ఉపాధ్యక్షుడుగా బొల్లపు రాంభూపాల్‌రెడ్డి, చెన్నంపల్లె అధ్యక్షుడుగా గంగుల వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడుగా వల్లపురెడ్డి బాలపుల్లారెడ్డి, చనుగొండ్ల అధ్యక్షుడుగా దివిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా వల్లపురెడ్డి పరమేశ్వర రెడ్డి, అవుకు పాలేరు అధ్యక్షుడుగా పశావుల ప్రభాకర్, ఉపాధ్యక్షుడుగా మేకల మదన గోపాల్, అవుకు తిమ్మరాజు అధ్యక్షుడుగా శేగు వెంకటరమణయ్య, ఉపాధ్యక్షుడుగా దూదేకుల ఫాతిమా, సంగపట్నం కోటావాణి అధ్యక్షుడుగా ఐవీ పక్కీర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా బత్తుల పెద్ద ఈశ్వరరెడ్డి, మెట్టుపల్లె బాలికుంట్ల అధ్యక్షుడుగా దూదేకుల దస్తగిరి, ఉపాధ్యక్షుడుగా పార్వతమ్మ, వేములపాడు అధ్యక్షుడుగా వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడుగా లింగాల శివుడు, కునుకుంట్ల అధ్యక్షుడుగా టి.వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఎం.రమణయ్య ఎన్నికైనట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండల పరిధిలోని ఆరు సాగునీటి సంఘం ఎనికల్లో టీడీపీ మద్దతు దారులను ఏకగ్రీవంగా ఎన్నుకన్నట్లు తహసీల్దారు పవన్‌కుమార్ తెలిపారు. బిజినేముల నీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ మద్దతు దారుడు అవుకు రాధాక్రిష్ణమూర్తి చైర్మన్‌గా వైస్ చైర్మన్‌గా నారబోయిన తిమ్మరాజు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి వరప్రాద్‌రావు తెలిపారు. అలాగే గుళ్లదుర్తి గ్రామ నీటి సంఘానికి చైర్మన్‌గా అక్కల సీతారామిరెడ్డి, వైస్‌చైర్మన్‌గా కాతా రవీంద్రారెడ్డి, చౌదరదిన్నె సంఘానికి చిలమకూరి రాఘవరెడ్డి, వైస్ చైర్మెన్‌గా సింహరాజు, జోళదరాశిలో చైర్మెన్‌గా యం. సుదాకర్, వైస్ చైర్మెన్‌గా బాలపుల్లమ్మ, కలుగొట్లలో చైర్మెన్ దోసకాయల గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మెన్‌గా బండిఆత్మకూరు సుబ్బులు, రేవనూరులో చైర్మెన్‌గా రామిరెడ్డి చిన్ననరసింహరెడ్డి, వైస్‌చైర్మెన్‌గా ఈడిగ తులసీగౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


అవుకు మండలం తిమ్మరాజు చెరువు అధ్యక్షుడిగా ఎన్నికైన రమణయ్యను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు


బిజినేములలో ఎన్నికైన చైర్మన్, వైస్‌చైర్మన్‌కు డిక్లరేషన్ పత్రాలు అందిస్తున్న ఎన్నికల అధికారి వరప్రసాద్‌రావు


శిరివెళ్లలో నియామకపత్రం అందుకుంటున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులు


ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి సంఘానికి నామినేషన్ అందజేస్తున్న సభ్యులు


పెద్దవంగలి సాగునీటి సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవరెడ్డి


గుండుపాపలలో సన్మానం పొందిన సంఘం చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యులు, అధికారులు

కొలిమిగుండ్ల : మండలంలోని ఐదు స్థానాలకు ఎన్నికలు జరగగా, నాలుగు స్థానాలు టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. హనుమంతుగుండం సాగు నీటి సంఘానికి వైసీపీ మద్దతుదారులు పోటీ పడినప్పటికీ సరైన పత్రాలు సమర్పించకపోవడంతో ఎన్నికల అధికారులు తిరస్కరించారు. దీంతో అది కూడా టీడీపీ మద్దతుదారులకే దక్కింది. కొలిమిగుండ్ల సంఘానికి అధ్యక్షులుగా గూడూరు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూలి చంద్రకళావతి, తిమ్మనాయినిపేటకు అధ్యక్షులుగా సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా పెద్ద ఓబన్న, ఎర్రగుడికి అధ్యక్షులుగా కాతా గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రామ్మోహన్‌రెడ్డి, హనుమంతుగుండం అధ్యక్షులుగా మహాలక్ష్మీ, ఉపాధ్యక్షులుగా సరస్వతి, అబ్దులాపురంకు అధ్యక్షులుగా బోడెద్దుల విశ్వనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా సిద్దార్థరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికైన వారిని పలువురు టీడీపీ నాయకులు అభినందించారు.

వైభవంగా దత్తాత్రేయ జయంతి

బేతంచెర్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని కర్నూలు రహదారిలో వెలసిన షిరిడీ సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, కాకడ హారతులు వేద పండితులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక పల్లకిలో ఏర్పాటు చేసి మాడవీధుల గుండా పల్లకి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృపాదం, భక్తులు పాల్గొన్నారు.

బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని ఎస్సార్బీసీ కాలనీలో సాయిబాబా దేవాలయంలో దత్తసాయి జయంతి శనివారం సాయంత్రం ఆలయ అధ్యక్షుడు శ్రీరామ వెంకటసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబాకు కాకడ హారతి, క్షీరాభిషేకం గావించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సత్సంగం అల్పాహార కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు దత్తసాయి జయంతి వేడుకల్లో పాల్గొని సాయిబాబాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.


అవుకులో షిరిడీ సాయినాథుడి గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

అవుకు : అవుకు పట్టణంలో వెలసిన షిరిడి సాయినాథుడి ఆలయంలో గురుదత్త జయంతి వేడుకలను ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఉదయం సాయినాథుడికి కాగడహారతి 8 గంటలకు చెక్కభజన కోలాటాలల మధ్య గ్రామోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సాయినాథుడిని దర్శించుకొని పూజలు చేశారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు


మూడురాళ్లపల్లెలో వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో నివాసాపురంలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి లక్ష్మీ గోదా దేవి అమ్మవారు మానస లింగేశ్వర స్వామి త్రిపుర సుందరి దేవి అమ్మవార్లకు శనివారం అభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరి పారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కుంకు మార్చన పూజలను నిర్వహించారు.

చాగలమర్రి: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి జల, పాలాభి షేకాలు, కలశ స్థాపన పూజలు చేశారు. విగ్రహాలతో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.